తెలుగు డిజిటల్ పత్రిక

# వేద

(టీ మీడియా అనుబంధం)

అక్షరం ఆయుధం, వార్తే మార్గం

నిజం నిష్పక్షపాతం | సమాజం కోసం | 24/7 వార్తలు | డిజిటల్ యుగం | సత్యం మా లక్ష్యం

### అప్రెంటీస్‌గా జాయన్ అవుతారా?

# పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్‌లో భారీగా ఖాళీలు

**టీ మీడియా, మే 22:** డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులకు గుడ్‌న్యూస్. భారత ప్రభుత్వ రంగానికి చెందిన పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్ (PSB) దేశవ్యాప్తంగా అప్రెంటిస్ శిక్షణ కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ క్రమంలో అర్హులైన అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. మరి, ఈ ట్రైనింగ్ కోసం ఎవరు అర్హులు? ఎన్ని ఖాళీలు ఉన్నాయి? శిక్షణ ఎన్ని రోజులు? ఎలా అప్లై చేసుకోవాలి? సహా తదితర వివరాలు ఈ స్టోరీలో చూద్దాం.

| | |
|---|---|
| పోస్టు పేరు – అప్రెంటిస్ శిక్షణ | ఖాళీలు – 635 |
| **తెలంగాణలో 20:** ఎస్సీ 3, ఎస్టీ 1, ఓబీసీ 5, ఈడబ్ల్యూఎస్ 2, యూఆర్ 9 | **ఆంధ్రప్రదేశ్‌లో 20:** ఎస్సీ 3, ఎస్టీ 1, ఓబీసీ 5, ఈడబ్ల్యూఎస్ 2, యూఆర్ 9 |

**అర్హతలు:**

- ఈ అప్రెంటిస్ శిక్షణ కోసం అప్లై చేసే అభ్యర్థులు కచ్చితంగా భారతీయులై ఉండాలి.
- జూన్ 6, 2026 నాటికి పోస్టులను అనుసరించి సంబంధిత విభాగంలో అభ్యర్థులు ఎలైనా గుర్తింపు పొందిన యూనివర్శిటీ నుంచి డిగ్రీ పాసై ఉండాలి.
- అప్రెంటిస్ శిక్షణ కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థి సంబంధిత రాష్ట్రం/కేంద్రపాలిత ప్రాంతానికి సంబంధించిన స్థానిక భాషలో ప్రావీణ్యం (చదవడం, రాయడం, మాట్లాడటం, అర్థం చేసుకోవడం) కలిగి ఉండాలి. అభ్యర్థి 8వ, 10వ, 12వ తరగతి లేదా గ్రాడ్యుయేషన్ స్థాయిలో ఆ స్థానిక భాషను ఒక సబ్జెక్టుగా చదివినట్లు మార్కుల సర్టిఫికెట్ ప్రూఫ్‌గా చూపించాల్సి ఉంటుంది.
- పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన విద్యార్థులు ఈ అప్రెంటిస్‌షిప్ శిక్షణకు అనర్హులు. అలాగే ఒక సంవత్సరం లేదా అంతకంటే ఎక్కువ పని అనుభవం ఉన్న విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోడానికి అర్హత లేదు. బివరగా డిగ్రీ పాసై 5 సంవత్సరాలు పూర్తి కాకూడదు.

**వయోపరిమితి:** అభ్యర్థుల వయసు మే 1, 2026 నాటికి కనీసం 20 సంవత్సరాలు పూర్తి భరత. గరిష్ఠంగా 28 సంవత్సరాలలోపు ఉండాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 5 ఏళ్లు, ఓబీసీ అభ్యర్థులకు 3 ఏళ్లు, దివ్యాంగులకు 5 సంవత్సరాలు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

**అప్రెంటిస్ శిక్షణ వ్యవధి:**
12 నెలలు. ప్రతి రోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ట్రైనింగ్.

**స్టైపెండ్:**
నెలకు రూ.12,300. అదనపు ఆలవెన్సులు ఎవ్వవి ఇవ్వరు.

**ఎంపిక విధానం:**
ఈ అప్రెంటిస్ ట్రైనింగ్‌కు ఎలాంటి రాత పరీక్ష ఉండదు. అప్లికేషన్ ఆధారంగా ఫైల్ చేసిన వివరాలు, విద్యార్హతలు, మెరిట్ ఆధారంగా ఎంపిక చేస్తారు. మెరిట్ లిస్ట్‌లో ఎంపికైన అభ్యర్థులకు మెయిల్ ద్వారా సుబాహాంనం అందతుంది. సర్టిఫికెట్ వెరిఫికేషన్, వైద్య పరీక్షల తర్వాత శిక్షణకు తీసుకుంటారు.

**దరఖాస్తు ఫీజు:**
జనరల్, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు రూ.250
ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూబీడీ అభ్యర్థులు రూ.100

**ముఖ్య తేదీలు:**
దరఖాస్తు ప్రారంభ తేదీ: 2026 మే 21
అప్లై చేయడానికి లాస్ట్ డేట్: 2026 జూన్ 6

**కావాల్సిన డాక్యుమెంట్లు:**

- టెన్త్, ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లు
- లోకేట్ లాంగ్వేజ్ ప్రూఫ్
- ఆధార్ కార్డ్
- బ్యాంక్ అకౌంట్ బుక్‌లెట్
- కుల ధ్రువీకరణ పత్రం

**దరఖాస్తు ప్రక్రియ:**
ఆన్‌లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. ఆఫ్‌లైన్‌లో అప్లై చేసుకునే వీలు లేదు.

దరఖాస్తు ప్రక్రియ: ఆన్‌లైన్ ద్వారా మాత్రమే. అప్లైన్ చేంది, వివరాలకు. వెబ్‌సైట్: www.punjabandsindbank.co.in

ੴ ਸ੍ਰੀ ਵਾਹਿਗੁਰੂ ਜੀ ਕੀ ਫ਼ਤਹਿ

Punjab & Sind Bank
(A Govt. of India Undertaking)

*Where service is a way of life*

**టీ మీడియా, మే 22, డిల్లీ బ్యూరో:** 'రోజగార్ మేలా'లో భాగంగా ప్రధాని నరేంద్ర మోడి మే 23న వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దేశవ్యాప్తంగా కొత్తగా ఎంపికైన 51 వేల మందికి పైగా యువతకు ప్రభుత్వ ఉద్యోగ నియామక పత్రాలు అందజేయనున్నారు. ఉదయం 11 గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో ప్రధాని యువతను ఉద్దేశించి ప్రసంగించనున్నారు.

- **ఇప్పటి వరకు 12 లక్షల నియామక పత్రాలు**
  ఉద్యోగాల సృష్టికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోమన్న కేంద్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా 'రోజగార్ మేలా' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా నిర్వహించిన 18 రోజగార్ మేళాల ద్వారా సుమారు 12 లక్షల నియామక పత్రాలు పంపిణీ చేసినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది.
- ఇప్పుడు నిర్వహించనున్న 19వ రోజగార్ మేలా దేశంలోని 47 ప్రాంతాల్లో ఒకేసారి జరగనుంది.
- ఇబటిలో ఎంపికైన అభ్యర్థులు భారతదేశం నలుమూలల నుంచి వచ్చిన వారే.
- కొత్తగా నియమతులమతున్న యువత కేంద్ర ప్రభుత్వంలోని పలు కీలక శాఖల్లో బాధ్యతలు స్వీకరించనున్నారు.

**వివరాలకు సంప్రదించండి:**
0877-2234185, 0877-2234186
వెబ్‌సైట్: www.veduni.tirumala.org

## వేద విజ్ఞాన పీఠములో ప్రవేశాలకు నోటిఫికేషన్,

**టీ మీడియా, మే 22, తిరుపతి :** 'రోజుమల తిరుపతి దేవస్థానాలు (తితిదే) పరిధిలోని శ్రీ వెంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం.. 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్ విడుదల చేసింది. ధర్మగిరి (తిరుమల), కీసర గుట్ట, విజయనగరం, ఐ.భీమవరం, నల్లొండ, కోటప్పకొండ వేద విజ్ఞాన పీఠములో వివిధ కోర్సులో హిందూ వైదిక సంప్రదాయం ప్రకారం ఉమనఃయం చేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోతచ్చు.

**ఈ కోర్సులు:**
ఖుగ్వేదం, శుక్లయజుర్వేదం, కృష్ణయజుర్వేదం, సామవేదం, ఆథర్వణవేదం, దివ్యప్రబంధం, వైఖానసాగమం, తంత్రసారాగమం, కృష్ణయజుర్వేద స్థాపత్యం, పాంచరాత్ర ఆగమం, శాక్తేయ శ్రీ విద్యత ఆగమం, శైవాగమం, ఆవస్థంబ పారోపిగిత్యం, పాంచరాత్రాగమం, తదితర కోర్సులో ప్రవేశాలు పొందవచ్చు.

**అర్హతలు:**

- అధ్యః ఐదు, ఎడో తరగతి విద్యార్హత.
- ఉపనయనం అయి ఉండాలి.
- ఐదో తరగతి వయసు: జూలై 1, 2014 నుంచి జూన్ 30, 2016 మధ్య జన్మించి ఉండాలి.
- ఎడో తరగతి వయసు: జూలై 1, 2012 నుంచి జూన్ 30, 2014 మధ్య జన్మించి ఉండాలి.
- దరఖాస్తు ఆవరి తేదీ: మే 31, 2026.

**దరఖాస్తు విధానం:**
ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి. తితిదే వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారం పూరించి ఈ కింది అడ్రస్‌కు పోస్టు ద్వారా సంపించాలి.

**అడ్రస్:**
యస్.వి. వేద విజ్ఞాన పీఠం, ధర్మగిరి, కోటప్పకొండ, భీమవరం, విజయనగరం, కీసరగుట్ట – మేర్యడ్ మల్కాజిగిరి, నల్లొండ జిల్లాల సంబంధిత చిరునామాలకు పోస్టు ద్వారా పంపించాలి.

వివరాలకు సంప్ర0877-2264090 | వెబ్‌సైట్: www.veduni.tirumala.org